కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -97 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 15-04-2026 బుధవారం పేజీలు : 6

# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్

- గాంధీ-అంబేద్కర్ దేశానికి రెండు కళ్లే
- విద్యే సమానత్వానికి మార్గం
- ఆర్టికల్ 3తో తెలంగాణ సాధ్యం
- ఉద్యమంలో బడుగు వర్గాల పాత్ర
- గద్దర్, అందెశ్రీకు సీఎం గుర్తింపు
- దళితులకు ప్రాతినిధ్యం పెరిగింది
- గత పాలనపై సీఎం విమర్శలు
- కుట్రలపై సీఎం హెచ్చరికలు
- బీజేపీపై సీఎం ఆరోపణలు




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్):** రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మాగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

**అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు:**

విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్?తో పాటు ఇవాళ గద్దర్?ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.

**గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు:**

తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్‌తో పాటు నలుగురు మంత్రులు, విప్?లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిథ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్‌గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.

మిగతాది 2 లో

# తమిళనాడు ఎన్నికలకు

## మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ




# బిహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరీ




# విద్యార్థులకు అలర్ట్

## మే తొలి వారంలో టెన్త్ ఫలితాలు!




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణ రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు అలర్ట్. ఈ పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ఫలితాల అప్డేట్ వచ్చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ముగియగా, ఈ ఫలితాలను రిలీజ్ చేసేందుకు విద్యాశాఖ కసరత్తులు ప్రారంభించింది. మే మొదటి వారంలోనే ఈ ఫలితాలు వస్తాయని ప్రాథమిక సమాచారం అందుతోంది. పరీక్షలు కొనసాగుతుండగానే సమాంతరంగా పదో తరగతి ఆన్సర్ సీట్ల వాల్యుయేషన్ నిర్వహించారు.

# ఇంటర్ రిజల్ట్స్ ఎఫెక్ట్

## మూడు రోజుల్లో 13 మంది బలవన్మరణం!




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విద్యార్థుల ఆత్మహత్యల కు కారణం అవుతున్నాయి. ఈ ఫలితాలు విడుదలైన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని మనస్తాపంతో గత మూడు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు

# క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్ పాడ్




○ ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..”ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను.

# నేడు సాయంత్రం ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## డిలిమినేషన్‌పై 'ఇండియా' కూటమి నేతలతో చర్చలు!




**న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన జాతీయ రాజకీయాలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు.తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణకు జరగబోయే నష్టంపై రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో 'ఇండియా' కూటమికి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. పునర్విభజన ప్రక్రియలో జనాభా ప్రాతిపదికన కాకుండా, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలనే డిమాండ్‌పై ఉమ్మడి పోరాటం చేసే అంశం, మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈ భేటీలో చర్చించనున్నట్లుగా తెలుస్తోంది.

# జువ్వలదిన్నె లో నేడు జగన్ పర్యటన




కావలి/నెల్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ఆయన సందర్శించనున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల ప్రయోజనాలకు విరుద్ధంగా హార్బర్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో, జగన్ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**కార్యకర్తల్లో నూతనోత్తేజం**

వైఎస్ జగన్ రాకతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది. పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రజా సమస్యలపై పోరాడేందుకు తమ నాయకుడు నేరుగా క్షేత్రస్థాయిలోకి వస్తుండటంతో కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జగన్ పర్యటన ద్వారా అటు మత్స్యకారులకు భరోసా ఇవ్వడంతో పాటు, ఇటు పార్టీ క్యాడర్‌లో ధైర్యం నింపేందుకు ఈ పర్యటన ఒక మైలురాయిగా మారుతుందని స్థానిక నేతలు భావిస్తున్నారు.

# తమిళనాడు ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మంగళవారం తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో భాగంగా 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఓటర్లను ఆకట్టుకునేలా భారీ హామీలను గుప్పించింది. మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల కల్పన, హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోను రూపొందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ మాట్లాడుతూ.. తమిళనాడులో డీఎంకే ఫాసిస్ట్ పాలనకు చరమగీతం పాడుతామని, కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మహిళా ఓటర్లే లక్ష్యంగా భారీ వరాలు

తన మిత్రపక్షం ఏఐఏడీఎంకే బాటలోనే నడుస్తూ, బీజేపీ కూడా ప్రతి ఇంటిలోని మహిళా యజమానురాలికి నెలకు 2,000 ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చింది. దీనితో పాటు ప్రతి ఇంటికి ఒకేసారి 10,000 నగదును కూడా అందజేస్తామని ప్రకటించింది. పండుగ కానుకలుగా పొంగల్, తమిళ ఉగాది (పుత్తాండు), దీపావళి సందర్భాల్లో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొంది. మహిళల రక్షణ కోసం బస్సులు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో 100% సీసీటీవీల ఏర్పాటు, జీరో-ఎఫ్ఐఆర్ రిపోర్టింగ్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

హిందుత్వ ఎజెండా, అభివృద్ధి మంత్రం

తమిళనాడులో హిందూ ఓటర్లను ఆకర్షించేలా.. భగవాన్ మురుగన్ గౌరవార్థం తైపూసం పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. తిరుపరంకుంద్రం కొండపై కార్తీక దీపం వెలిగించే సంప్రదాయాన్ని పునరుద్ధరించి, దానికి పూర్తి రక్షణ కల్పిస్తామని స్పష్టం చేసింది. ఇక మౌలిక సదుపాయాల విషయానికి వస్తే.. చెన్నై-బెంగళూరు, చెన్నై-హైదరాబాద్ మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్లు, కోయంబత్తూరు-తిరుప్పూర్-సేలం ఆర్ఆర్ టీఎస్ ప్రాజెక్టులతో పాటు చెన్నై నుంచి ఢిల్లీ, ముంబై, కోల్‌కతా నగరాలకు స్లీపర్ వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తెస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచింది. ఈ ఎన్నికల మేనిఫెస్టో బీజేపీ పార్టీ ఎన్ని సీట్లను సాధించి పెడుతుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# బిహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరీ



న్యూస్ డెస్క్ 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): నితీశ్ కుమార్ రాజీనామాతో బిహార్ నెక్ట్స్ సీఎం ఎవరు అనే సస్పెన్స్ కు తెరపడింది. బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి పేరు అధికారికంగా ఖరారైంది. నేడు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. దీంతో బీజేపీ నుంచి బిహార్ కు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టబోతున్న తొలి నేతగా సామ్రాట్ రికార్డు సృష్టించబోతున్నారు. 21 ఏళ్లు బిహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన నితీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. 57 ఏళ్ల సామ్రాట్ చౌదరి ప్రస్తుతం నితీష్ కుమార్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బీహార్‌లోని కీలక సామాజిక వర్గమైన కుష్వాహా (కోయిరీ) ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి. రాష్ట్రంలో యాదవుల తర్వాత అతిపెద్ద వెనుకబడిన వర్గంగా ఉన్న కుష్వాహాల నుంచి ముఖ్యమంత్రిని ఎంపిక చేయాలని జేడీయూ కూడా ప్రతిపాదించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నితీశ్ కుమార్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై కొత్త ప్రభుత్వం బీహార్ అభివృద్ధి పనులను చూసుకుంటుంది. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి సహకారం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

# క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్ పాడ్

మొదటి పేజీ తరువాయి

. క్వాంటం సైన్స్ వంద ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సృష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటం టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్-యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలతో పాటు అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీ ని వేగంగా పూర్తి చేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటం కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.




క్వాంటం రంగంలో ఆత్మనిర్భర్‌గా ఆంధ్రప్రదేశ్

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ కీలకం, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ ప్రధానం. క్వాంటం సాంకేతికతలో సాధికారిత సాధించిన దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశం ఉంటుంది. భారతీయ పరిశోధకులకు క్వాంటం హార్డ్‌వేర్ పరీక్షించేందుకు అమరావతి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రధాన కేంద్రం అవుతుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని అమరావతి 1 ఎస్ కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని అమరావతి 1క్యూ కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి తోడ్పడతాయి. అమరావతిలో ఏర్పాటైన ఈ రెండూ టెస్ట్ ఫెసిలిటీలు క్వాంటం టెక్నాలజీలో దేశ సామర్థ్యాన్ని పెంచాయి. కేవలం 8 నెలల్లోనే క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను ఇచ్చిన సూచనల మేరకు ఇవి ఏర్పాటయ్యాయి. దేశానికి, ప్రపంచానికి కావాల్సిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా ఇక్కడే తయారు చేసేలా కార్యాచరణ చేపట్టాం. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ సహా వివిధ సంస్థల భాగస్వామ్యంతో స్వదేశీ టెక్నాలజీతోనే ఈ క్వాంటం టెస్ట్ బెడ్‌లు సిద్ధమయ్యాయి. ఇక వ్యూహాత్మక టెక్నాలజీల్లో భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయటం ఆత్మనిర్భర్ కార్యక్రమంలో కీలకమైన అంశం. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించుకున్న 10 సూత్రాల్లో డీప్ టెక్ కూడా ఓ కీలకమైన అంశం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

# ఆ నల్లికుట్లోళ్లను గోతిలో పాతి పెట్టండి అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం హాట్ కామెంట్స్

న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): రక్తం చిందకుండా యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మాగాంధీ నిరూపిస్తే, ఆ గొప్ప దేశాన్ని అద్భుతంగా పరిపాలించి ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలుపొచ్చవచ్చని నిరూపించింది డా.బిఆర్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వడం ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడపవచ్చని చెప్పిన మార్గదర్శి, ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఈ దేశానికి రెండు కళ్లలో ఒకటి మహాత్మాగాంధీ అయితే మరో కన్ను డా.బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మంత్రులతో కలిసి సీఎం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.

అంబేద్కర్ వల్లే తెలంగాణ ఏర్పాటు:

విద్య ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఈ విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, గౌరవం ఇస్తుందని సంపూర్ణంగా నమ్మారన్నారు. ప్రపంచ దేశాలలోని పేరెన్నిక గల యూనివర్సిటీల్లో చదివి వచ్చిన అంబేద్కర్ ఆలోచన విధానమే ఇవాళ భారతదేశం ఆలోచన అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రజాపాలన విధానం అని, తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో పెట్టిన ఆర్టికల్ 3 అని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాల పిల్లలే ముందుండి ప్రత్యేక పాత్ర పోషించారు. అంబేద్కర్?తో పాటు ఇవాళ గద్దర్‌ను గుర్తు చేసుకోవాలన్నారు. గద్దర్ తన కాలికి గజ్జె కట్టి గొంగడి భుజాన వేసి తెలంగాణ పల్లెల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారు. ఈ చరిత్రను సమాజం మరిచిపోతుందని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమే అవుతుందన్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతం ఈ నినాదం రణనినాదమై తెలంగాణ పల్లెల్లో మార్మోగి రాష్ట్రాన్ని సాధించుకునేలా చేసిందని ఈ గీతమే ఇప్పుడు రాష్ట్ర గీతంగా అవతరించిందన్నారు.

గత ప్రభుత్వంలో దళితులంటే ఓర్వలేదు:

తెలంగాణ వచ్చిన మొదటి పదేళ్లలో ఉద్యమంలో ముందున్న వారి పరిస్థితి ఎలా ఉంది? గద్దర్, అందెశ్రీ లాంటి వారి పరిస్థితి ఎలా ఉందని ఆలోచించాలన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఏదేదో హామీలు ఇచ్చారు. కానీ మంత్రివర్గంలో దళితులు, గిరిజనులకు వారిచ్చిన ఇచ్చిన స్థానం ఏంటో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఆనాడు మంత్రి వర్గంలో ఏ జాతికి ఎంత స్థానం ఉంది? ఈనాడు మంత్రి వర్గంలో ఎంత స్థానం ఉందో మీరే లెక్క చెప్పాలన్నారు. ఒక స్పీకర్‌తో పాటు నలుగురు మంత్రులు, విప్?లలో దళితులు, గిరిజనులకు ఇంతటి ప్రాతినిధ్యం ఉమ్మడి రాష్ట్రంలోనైనా దక్కలేదన్నారు. భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్‌గా ఉంటే ఓర్వలేక అవమానకర రీతిలో అతడిని తొలగించిన చరిత్ర మన కళ్లముందే ఉందన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే అవమానకరంగా మాట్లాడుతున్నారు. ఒక దళిత బిడ్డ ఆర్థిక మంత్రిగా, వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉండకూడదా? ఒక దళిత బిడ్డను అధ్యక్ష అని పిలవాల్సి వస్తుందని కొంత మంది అసెంబ్లీకే రావడం లేదంటే దళితుల పట్ల గౌరవం ఏపాటిదో ఓ సారి ఆలోచన చేయాలన్నారు. అందువల్ల వారి చేత మోసం, అవమానానికి గురైందో అదే జాతి బిడ్డను అధ్యక్ష నాకు మైక్ ఇవ్వమని అడిగే పరిస్థితి ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. 110 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా దళితులకు అవకాశం ఇచ్చామన్నారు.

వారిని గోతిలో పెట్టే బాధ్యత మీదే:

దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలే ఈ దేశం భారతం భవిష్యత్, సంపద అని ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే అన్ని రకాలుగా ప్రోత్సహించడానికే ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ ప్రయత్నాల వల్లే గత పదేళ్ల పాలన, ఈ రెండేళ్ల మా పాలన చూసి ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలుమాకు పట్టం కడుతుంటే చూసి ఓర్వలేక కుట్రలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మేము ఇందిరమ్మ ఇండ్లలో మెజారిటీ వాటా దళితులు, గిరిజనులకు ఉందనేది నిజం కాదా? మేము వచ్చాక 67 వేలకు పైగా ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్లో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాయన్నారు. గతంలో జరిగిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ మేము ముందుకు వెళ్తుంటే కొంత మంది వెనకాల నుంచి కుట్రలు చేస్తూ గోతులు తవ్వుతున్నారు. అలాంటి వారిని అదే గోతిలో పాతిపెట్టే బాధ్యత మీరు తీసుకోండి. ముందు వైపు నేను చూసుకుంటా. వెనకాల గోతులు తవ్వే వారిని, నక్కజిత్తులోలను, నల్లికుట్లోలను మీరే ఏదో ఒకటి చేయాలన్నారు. లేదంటే మంచి లక్ష్యంతో పని చేస్తుంటే నష్టం జరుగుతుందన్నారు. గత పాలకులు అంబేద్కర్ కు జయంతి, వర్ధంతికి ఎన్నిసార్లు నివాళి అర్పించారో అర్థం చేసుకోవాలన్నారు.

బీజేపీ కుట్రలు:

నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని సీఎం ధ్వజమెత్తారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని 50 శాతం ప్రాతిపదికన పెంచుతామని దక్షిణాది రాష్ట్రాల సీట్ల కోటా తగ్గించాలని చూస్తున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులుగా ఉన్నవాళ్ళకి తెలియడం లేదా? అని ప్రశ్నించారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారని దక్షిణాది రాష్ట్రాల్లో ప్రో రేటా ప్రకారం సీట్ల పెంపు కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుందని ఈ ప్రభుత్వం మీది.. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదన్నారు.

# నేడు సాయంత్రం ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## డిలిమినేషన్‌పై 'ఇండియా' కూటమి నేతలతో చర్చలు!



న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన జాతీయ రాజకీయాలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణకు జరగబోయే నష్టంపై రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో 'ఇండియా' కూటమికి చెందిన కీలక నేతలతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. పునర్విభజన ప్రక్రియలో జనాభా ప్రాతిపదికన కాకుండా, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలనే డిమాండ్‌పై ఉమ్మడి పోరాటం చేసే అంశం, మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఈ భేటీలో చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. జనాభాకు 50 వాతం, జీఎస్‌డీపీ 50 శాతం తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

అదేవిధంగా రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ నిధులు, ఇతర అభివృద్ధి పనులపై కూడా కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా పార్టీ అధిష్టానంతో రేవంత్ రెడ్డి చర్చించబోతున్న నేపథ్యంలో ఈ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# ఎక్కడ డిక్లరేషన్ ఇచ్చారో అక్కడే సభలు..

## బిఆర్ఎస్ కార్యాచరణ ప్రకటించిన కేటీఆర్



న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): తెలంగాణలో రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే ఎత్తులకుపై ఎత్తులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా రాబోయే రెండేళ్లకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరు కాబోతున్నారని ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఈ రెండు కార్యక్రమాలు అయ్యాక మే, జూన్ నెల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాలను ట్రాక్ ఎక్కించబోతున్నట్లు వెల్లడించారు. తొలుత ఎస్సీ, ఎస్టీలతోనే మొదలు పెట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు డిక్లరేషన్లు ప్రకటించి ప్రజలను మోసం చేసిందని ఈ విషయాన్ని గుర్తు చేసేలా ఏయే ప్రాంతాల్లో డిక్లరేషన్లు ప్రకటించారో అదే ప్రాంతంలో ఆ డిక్లరేషన్లను గుర్తు చేస్తూ సభలు పెట్టబోతున్నట్లు వెల్లడించారు.

అంబేద్కర్ ను కాంగ్రెస్ రాజకీయాలకు వాడుకుంది:

అంబేద్కర్ బాటలో తెలంగాణ సాధించామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను తన రాజకీయాల కోసం వాడుకుందని, రెండు సార్లు పార్లమెంట్ కు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదని కనీసం పార్లమెంట్ లో ఆయన ఫోటో కూడా పెట్టలేదన్నారు. 125 అడుగుల విగ్రహాన్ని సంకెళ్లతో బంధిస్తే మేము ఆరోజు వార్నింగ్ ఇస్తే ఈరోజు అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు తెరుచుకున్నాయన్నారు. కాంగ్రెస్ ది అరాచక, మూర్ఖపు ప్రభుత్వం అని ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. వెయ్యి గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందన్నారు.

# ఇంటర్ రిజల్ట్స్ ఎఫెక్ట్..

## మూడు రోజుల్లో 13 మంది బలవన్మరణం!



న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు విద్యార్థుల ఆత్మహత్యల కు కారణం అవుతున్నాయి. ఈ ఫలితాలు విడుదలైన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని మనస్తాపంతో గత మూడు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. తాజాగా సంగారెడ్డి జిల్లాకు చెందిన రమేష్, నందిని, నిర్మల్ జిల్లాకు చెందిన మణివర్ధన్, భూక్యా ఆకాష్, సిద్దిపేట జిల్లాకు చెందిన పొట్ల ప్రత్యూషలు తమ ప్రాణాలను తీసుకున్నారు. చదువులో వెనుకబడ్డామన్న భయం, సమాజానికి ముఖం చూపలేమన్న ఆందోళనతో కన్నవారికి కడుపుకోత మిగిల్చి అనంతలోకాలకు వెళ్తుండటం చూసి ఆయా గ్రామాల ప్రజలు కన్నీటిపర్యంతమవుతున్నారు.

అంతకుముందు జరిగిన ఘటనల్లో హైదరాబాద్‌లోని వారసిగూడకు చెందిన కళ్యాణి, నాచారానికి చెందిన లక్ష్మితో పాటు మెదక్ జిల్లాకు చెందిన సాయిరాం, ఉట్నూర్‌కు చెందిన సౌజన్య, భూత్పూర్ మండలానికి చెందిన శ్రావణి, సూర్యాపేట జిల్లాకు చెందిన సౌజన్య, రంగారెడ్డి జిల్లాకు చెందిన అభియాదవ్ అనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో విద్యావేత్తలు, మనస్తత్వ నిపుణులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలనేవి జీవితంలో ఒక భాగమే తప్ప, అవే జీవితం కాదని.. ఫెయిల్ అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఒక్కసారి విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసిపోదని, సప్లిమెంటరీ పరీక్షల ద్వారా తిరిగి విజయం సాధించే అవకాశం ఉందని విద్యార్థులకు హితవు పలుకుతున్నారు.

# విద్యార్థులకు అలర్ట్... మే తొలి వారంలో టెన్త్ ఫలితాలు!

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులకు సంబంధించిన మూల్యాంకనం పూర్తయినట్లు సమాచారం అందుతోంది. ఇక సైన్స్, సోషల్ వాల్యుయేషన్ తో పాటు స్కానింగ్ ప్రక్రియ మిగిలి ఉంది. ఈ తతంగం మొత్తం ఈ నెల 25వ తేదీ లోపు పూర్తవుతుందని తెలుస్తోంది. ఈ లెక్కన మే మొదటి వారంలోనే తెలంగాణ పదో తరగతి పరీక్షా ఫలితాలు రిలీజ్ అవుతాయి. కాగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే.

# సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు

## ఘాటుగా రియాక్ట్ అయిన జగ్గారెడ్డి




న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం జగ్గారెడ్డి గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు విలువ లేదు. సమస్య గురించి చర్చించకుండా రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై సైతం ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారు. కానీ ఆయన గురించిన సమాచారం పూర్తిగా ఇంకా నా దృష్టికి రాలేదని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి ప్రాంతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి భూ దందాలు చేయలేదని స్పష్టం చేశారు. గతంలో నా మీద కూడా ఇలాంటి ఆరోపణలు చేశారు. 2014 తర్వాత నేను ఎక్కడ దొరుకుతానా అని తెగ ట్రై చేశారు. నేను ఎక్కడా అవకతవలకు పాల్పడినట్టు ఆధారాలు లభించకపోవడంతో నిరాశ చెందారని జగ్గారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ చేసిన ఒత్తిడి వల్ల ఏదో ఒకటి చేయాలని అధికారులు భావించారు. కానీ కుదరలేదని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి జరిగే అన్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అది జీర్ణించుకోలేక రేవంత్ రెడ్డిని బీజేపీ నేతలు టార్గెట్ చేశారని జగ్గారెడ్డి మండిపడ్డారు.

# సీపీ సజ్జనార్‌ను కలిసి ఫిర్యాదు చేసిన మంగ్లీ




న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): ప్రముఖ సినీ గాయని మంగ్లీ మైక్రో ఫైనాన్స్ వివాదం కేసు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంలో ఆమె మంగళవారం నగర సీపీ వి.సి. సజ్జనార్ ను కలిశారు. తనపై సోషల్ మీడియాలో, ఇతర వేదికల ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆమె ఆయనకు ఫిర్యాదు చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అడ్వకేట్ సుబ్బారావు అనే వ్యక్తి తనపై దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా తనను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేస్తున్న సదరు అడ్వకేట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మంగ్లీ ఈ సందర్భంగా కోరారు.

# కొల్లూరు భూముల పోరాటానికి కొత్త దిశ

## సుబ్బారెడ్డి నాయకత్వంపై ప్లాట్ యజమానుల గట్టి నమ్మకం

### విశ్వాసమే బలం -- యజమానుల నిర్ణయం

హైదరాబాద్ పరిసరాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. ఈ వివాదంలో ప్లాట్ యజమానులు ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారు---విలువలతో కూడిన నాయకత్వం వెంట నడవాలని. ముఖ్యంగా వీవయిథీు ×అటథీు అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి పై వారు గట్టి నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎదురైన అనుభవాల తర్వాత, ఇప్పుడు ఒక సమిష్టి దిశలో కదలాల్సిన అవసరాన్ని వారు గుర్తించారు. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి గారి నాయకత్వం వారికి ఒక మార్గదర్శకంగా మారింది.

నాయకత్వంపై నమ్మకం -- అనుభవం ఇచ్చిన ధైర్యం

ప్లాట్ యజమానులు సుబ్బారెడ్డి గారి నాయకత్వంపై చూపుతున్న విశ్వాసం యాదృచ్ఛికం కాదు. ఆయన గత అనుభవం, విలువలకు కట్టుబడి ఉండే స్వభావం దీనికి ప్రధాన కారణాలు. సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాలనే ఆయన దృక్పథం యజమానులకు ధైర్యాన్ని ఇస్తోంది. వివాదాస్పద మార్గాలకు దూరంగా ఉండి, న్యాయపరమైన పద్ధతుల్లో ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. అందువల్లే యజమానులు ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నారు.

మెసారా ఇన్ ఫ్రా -- సమిష్టి వేదికగా మారింది

ఈ క్రమంలో Mesara Infra సంస్థ ఒక కీలక వేదికగా మారింది. విడివిడిగా ఉన్న ప్లాట్ యజమానులను ఒకే చోట చేర్చడంలో సంస్థ పాత్ర ముఖ్యంగా కనిపిస్తోంది. ప్రతి యజమాని సమస్యను సమిష్టి సమస్యగా తీసుకుని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఈ సమన్వయం వల్ల యజమానుల వాదన మరింత బలపడుతోంది. మెసారా ఇన్ ఫ్రా ఆధ్వర్యంలో ఈ పోరాటం క్రమబద్ధంగా సాగుతోంది.

విలువలతో నడిచే వ్యాపారం -- నమ్మకానికి కారణం

సుబ్బారెడ్డి గారి వ్యాపార విధానం కూడా ఈ విశ్వాసానికి కారణంగా నిలుస్తోంది. చట్టబద్ధత, పారదర్శకత, నిబద్ధత అనే మూడు సూత్రాలపై ఆయన వ్యాపారాన్ని నడుపుతున్నారు. కస్టమర్లతో స్పష్టమైన వ్యవహారం, పత్రాల పరంగా ఖచ్చితత్వం ఆయన విధానంలో భాగం. ఈ లక్షణాల వల్లే ప్లాట్ యజమానులు ఆయనపై విశ్వాసం ఉంచుతున్నారు. ఇది కేవలం వ్యాపారం కాకుండా, బాధ్యతతో కూడిన చర్యగా కనిపిస్తోంది.

MESARA
Infra Developers Limited

1984 విభజన -- చట్టబద్ధ పునాది

కొల్లూరు భూముల వ్యవహారంలో 1984లో జరిగిన విభజన ఒక ముఖ్యమైన దశ. అప్పట్లో భూములను చట్టబద్ధంగా విభజించి, ప్రతి భాగానికి స్పష్టమైన హక్కులు నిర్ణయించారు. ఈ ప్రక్రియ తర్వాతే ప్లాట్ల అమ్మకాలు జరిగాయి. రిజిస్ట్రేషన్ ద్వారా యాజమాన్యం బదిలీ కావడం వల్ల చట్టబద్ధత మరింత బలపడింది. ఈ పునాది ఇప్పటికీ యజమానుల వాదనకు ఆధారంగా నిలుస్తోంది.

2002 తర్వాత పరిణామాలు -- సమస్యకు మూలం

అయితే 2002 తర్వాత పరిస్థితులు మారాయి. కొంతమంది వ్యక్తులు భూములను ఆక్రమించడం ప్రారంభించారని యజమానులు చెబుతున్నారు. ఈ పరిణామాల వల్ల అసలైన యజమానులు తమ హక్కులను వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే ప్రస్తుతం ఉన్న వివాదానికి ప్రధాన కారణంగా మారింది. సమస్య క్రమంగా క్లిష్టమైందని వారు పేర్కొంటున్నారు.

చట్టబద్ధ పోరాటం -- న్యాయం కోసం అడుగులు

ప్రస్తుతం ప్లాట్ యజమానులు చట్టబద్ధ మార్గంలోనే ముందుకు సాగుతున్నారు. కోర్టులు, సంబంధిత అధికారుల ద్వారా తమ హక్కులను రుజువు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పత్రాల ఆధారంగా తమ యాజమాన్యాన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. మెసారా ఇన్ ఫ్రా మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియ క్రమబద్ధంగా సాగుతోంది. న్యాయం సాధ్యమవుతుందని వారు విశ్వసిస్తున్నారు.

ఐక్యతతో ముందుకు -- భవిష్యత్ ఆశలు

ఈ మొత్తం వ్యవహారంలో ప్లాట్ యజమానుల ఐక్యత ప్రధాన బలం. ఒకే వేదికపైకి రావడం వల్ల వారి వాదన బలపడింది. సుబ్బారెడ్డి గారి నాయకత్వంలో ఈ ఐక్యత మరింత బలపడుతోంది. భవిష్యత్తులో ఈ పోరాటం విజయవంతమవుతుందని వారు ఆశిస్తున్నారు. కొల్లూరు భూముల సమస్యకు న్యాయమైన పరిష్కారం దొరుకుతుందనే నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది.

---

## వైయస్సార్సీపి పార్టీ అరాచకాలను ఎండగట్టతాం.. తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి..!!



కడపజిల్లా (బిఎన్ఎస్) ఏప్రిల్ 14:రాజంపేట నియోజకవర్గంలో గత వైయస్సార్సీపి ప్రభుత్వంలో వైసిపి నాయకులు పాల్పడిన భూఅక్రమాలను, అరాచకాలను,ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు రాజంపేట మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చమర్తి జగన్ మోహన్ రాజుతెలియజేశారు.

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉంటానని చమర్తి హామీ ఇచ్చారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు చమర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్, పార్లమెంట్ కమిటీ సభ్యులు,మండల పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, మండల క్లస్టర్ ఇన్చార్జు యూనిట్ ఇన్చార్జులు, గ్రామ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## సూర్యాపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు




రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల వారికి సామాను చేసి, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు మనమంతా రుణపడి ఉంటామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్.... ఆ వివక్ష తొలగించేందుకు తాను రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అందరికి సమానంగా మానవ హక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.

## రాపూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):- నెల్లూరు జిల్లా రాపూరు పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలాజీ కాంప్లెక్స్ నుండి పోలీస్ స్టేషన్ వరకు తప్పెట్లతో ర్యాలీ గా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సభ ప్రాంగణం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఆలిండియా ఫోరమ్, ఏపీ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని, ఆయన యావత్ భారతదేశానికి గర్వకారణమన్నారు. ముఖ్యంగా భారత కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫోరమ్, ఏపీ ఎమ్మార్పిఎస్ నేతలు డేగా రాఘవేంద్ర రావు, కొండా పురం వెంకటేశ్వర్లు, వేసిపోగుల హనుమంతయ్య, వేగూరు విజయ్ తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి!



అనకాపల్లి, , ఏప్రిల్ 14:అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చేలా కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వర రావు, బీజేపీ నాయకులు వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు లు పేర్కొన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొనడంతో కార్యక్రమం మరింత సందడిగా సాగింది. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్పాలు నివాళులు అర్పించారు. బాపూ బొమ్మల వద్ద జరిగిన కార్యక్రమానికి అనుసంధానంగా నినాదాలు, అంబేద్కర్ సిద్ధాంతాలపై చిన్న ప్రసంగాలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో అసమానతలను తొలగించడానికి, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించిన నేతగా ఆయనను అభివర్ణించారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో సమానత్వం ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయన కృషి చేశారని గుర్తుచేశారు. అలాగే అంబేద్కర్ చెప్పిన భావజాలం ఆధారంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు సరిగ్గా ప్రజలందరికీ చేరేలా బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన విద్యార్థులకు నైపుణ్య శిక్షణలు అందించడం, అణగారిన వర్గాలకు రక్షిత అవకాశాలు కల్పించడం వంటి అంశాలు ఆయన ఆశయాలకు అనుగుణమని వివరించారు.అనంతరం యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు సూచించారు. యువత చదువుపై దృష్టి పెట్టి, రాజ్యాంగం ఇచ్చిన విలువలను గౌరవిస్తూ సమాజంలో ఐక్యత కోసం కృషి చేయాలని కోరారు. ఎటువంటి భేదభావాలకు తావు లేకుండా, ప్రతి ఒక్కరూ తమ హక్కుల్ని తెలుసుకుంటూ బాధ్యతల్ని కూడా నెరవేర్చాలని అన్నారు. సమాజంలో సామరస్యాన్ని పెంచేలా కుల, మత, ప్రాంతాలకతీతంగా కలిసి ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.తదుపరి కార్యక్రమంలో కేక్ చేసి వేడుకలు జరిపారు. బీజేపీ శ్రేణుల మధ్య ఆత్మీయంగా ఫోటోలు దిగడంతో కార్యక్రమానికి మరింత ఉత్సాహం వచ్చింది. బీజేపీ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, దూలం భూసిరాజు , గైపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ యోజన ఉత్సవ్ కార్యక్రమం లో కూటమి నేతలతో కలిసి పాల్గొన్న అనకాపల్లి ఎంపీ




పెందుర్తి నియోజకవర్గం పాత సబ్బవరం ఎస్సీ కాలనీలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పీఎం సూర్యఘర్ ముఫ్టీ బిజిలీ జగజ్జీవన్ జ్యోతి యోజన పథకాన్ని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం. రమేష్ , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ , ఏపీ ఆయిల్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి మరియు నియోజకవర్గ కూటమి నాయకులు తో కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రూ.8,848 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే లక్ష్యంతో ఈ పథకం అమలు అవుతోందన్నారు.ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 7.7 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లు అందజేస్తున్నామని,ప్రతి ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌ను పరిశీలించిన ఎంపీ , స్థానిక ప్రజలతో మాట్లాడి పథకం ప్రయోజనాలను వివరించారు.దేశంలోని ప్రతి ఇంటికి స్వయం విద్యుత్ సాధన అనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా ఈ పథకం విజయవంతంగా అమలు అవుతోందన్నారు.పీఎం సూర్యఘర్ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

BNS BHARAT NEWS SPECTRUM ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్ 15-04-2026

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు




భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది . అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక గల ఫుల్ బాగ్ రోడ్డు నందు గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ సూదికొండ మాణిక్యాలరావు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ భారతదేశంలోని అట్టడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో స్వేచ్ఛ సమానత్వం వంటి అనేక హక్కులు భారత రాజ్యాంగ రచన ద్వారా తీసుకుని వచ్చిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయమైన బడుగు బలహీన వర్గాల ఉన్నతి కేవలం రాజకీయ అధికారం సాధించడం ద్వారా మాత్రమే వస్తుందని భావించి మహనీయులు కాన్షిరామ్ ఇదే రోజున బహుజన సమాజ్ పార్టీని స్థాపించడం జరిగిందని ఆయన తెలియజేశారు . బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ అన్ని హక్కులను సాధించుకోవడం కోసం రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల రాష్ట్ర నేత పావడ కామరాజు ఫోరం ఫర్ సోషల్ రైట్స్ జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు ప్రజా సంఘాల ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొట్టా చిన్ని యాదవ్ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు కనకేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా నాయకులు కోరుబిల్లి జగదీష్ ఉడింగల నాగేంద్ర కుమార్ దళిత బహుజన ఆదరణ సేవా సంఘం నాయకులు కొల్లి సత్యారావు మానస సేవా సంఘం నాయకులు కట్టుమూరి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన... నేదురుమల్లి



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్) :- భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా రాపూరు మండలంలోని తూమాయి గ్రామం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి మల్లి రామ్ కుమార్ రెడ్డి.అనంతరం భారత రాజ్యాంగంలో అంబేద్కర్ సేవలు గురించి తెలియజేసారు. ఆయనతో రాపూరు మండలం నాయకులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యస్.ఈ.సి. సభ్యులు పాపకన్ను మధుసూదన్ రెడ్డి,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఆరో రోజు కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష: బాపుఘాట్‌లో జెండా ఆవిష్కరణ



బిఎన్ఎస్ ,హైదరాబాద్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారత రైతులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలను నిరసిస్తూ, ముఖ్యంగా భారత్-యూఎస్ ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ చేపట్టిన 'కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష' ఆరో రోజుకు చేరుకుంది. మంగళవారం ఉదయం బాపుఘాట్ వద్ద జెండా ఆవిష్కరణతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖాలిద్, కో-ఇంచార్జీలు భవ్య, రోషిని కునాల్ జస్వాల్ సూచనల మేరకు ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సీనియర్ నాయకులు ముదిరెడ్డి కోదండ రెడ్డి హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను పణంగా పెడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై యువజన కాంగ్రెస్ పోరాడటం అభినందనీయమన్నారు. రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ ముదిరాజ్, ఇబ్రహీంపట్నం ఉపాధ్యక్షులు అమర్, రాజేంద్రనగర్ ఉపాధ్యక్షులు చందు యాదవ్, మహేశ్వరం ఉపాధ్యక్షులు ఫాజిల్, శేర్లింగంపల్లి ఉపాధ్యక్షులు ముష్రఫ్, బిలాల్‌లతో పాటు జిల్లా కార్యదర్శులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే సమాన సమాజానికి పునాది

## తమ్మంగులలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహణ.




చింతపల్లి, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని చింతపల్లి మండలం తమ్మంగుల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సచివాలయంలో సెక్రటరీ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ స్వర్ణలత ప్రత్యేక అధికారిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వంతల బుజ్జిబాబు మాట్లాడుతూ --- అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సమానత్వం, విద్య, హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. ఆయన చూపిన మార్గమే భారత ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, విద్యా అవకాశాలు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆలోచనల బాటలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. కుల నిర్మూలన, అంటరానితనం నిర్మూలన ద్వారా అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. దళితుల విముక్తి, పీడిత వర్గాల సంక్షేమం, లౌకికత, హేతువాద భావాల కోసం అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ సింధిరి మల్లేశ్వరరావు, గెమ్మెలి బేస్, వంతల నాయుడు, గెమ్మెలి సన్యాసిరావు, మోహన్‌రావు, శ్రీను, చిన్నారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన విధానం పై అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్14: జనగణన- 2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా https://se.census.gov.in అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మంది ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆమె సూచించారు. అలాగే సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని అలానే ఈ స్వీయ గణన లో పొందుపరచిన సమాచారం పూర్తీ సురక్షితమని కూడా ఆమె స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ స్వీయ గణన విధానం కార్యక్రమం పై జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ విజ్ఞప్తి చేశారు.

# పాడేరు ఐటిడీఏ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నాకు పోస్టర్ల ఆవిష్కరణ.




పాడేరు,బిఎన్ఎస్: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడీఏ కార్యాలయం ఎదుట ఈ నెల 21వ తేదీ మంగళవారం నిర్వహించనున్న ఉపాధ్యాయ సమస్యల సాధన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం చింతపల్లి స్థానిక సీహెచ్ స్కూల్ ఆవరణలో ఆవిష్కరించారు. జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులు యు.వి. గిరి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రామరాజు పడల్, సూర్యనారాయణ పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ పలు డిమాండ్ల సాధన కోసం ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్‌ను రద్దు చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలను గ్రేడ్-1 హెచ్‌ఎంలుగా మార్చాలని కోరారు. అలాగే గిరిజన సంక్షేమ, గురుకుల, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో ట్యూటర్లు, వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మత్యలింగం, జిల్లా ఉపాధ్యక్షురాలు రమణమ్మ, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జి. మోహన్ రావు, మండల అధ్యక్షులు కిట్లని ప్రసాద్, జయబాధురి, రూప తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం (బిఎన్ ఎస్ )ఏప్రిల్ 14..అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి వీర్రాజు కుమారుడు, పదవ తరగతి విద్యార్థి నాగులపల్లి మణికంఠ థైరాయిడ్ సమస్యతో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు స్పందించారు.ఈ సందర్భంగా ఏపీ చైల్డ్ కమిషన్ మెంబర్ కొప్పుల నాగమనస పరామర్శించారు. అమలాపురం నియోజక వర్గం పెద్దలు లింగోలు పండు , గ్రామ పెద్దలు దంగేటి బాబులు, పోలిశెట్టి ఉమ, నిమ్మకాయల రాజేష్, మురమళ్ళ వీర వెంకటస్వామి కలిసి మణికంఠ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుంకర చిన్నబ్బాయి, పడమటి చిట్టిబాబు,ఏరుబండి బుజ్జి, పోలిశెట్టి సురేష్ ,బోగిశెట్టి సుధీర్ కుమార్ , సాక బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ (బిఎన్ ఎస్ ) ఏప్రిల్ :14కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు మార్గదర్శకుడైన భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాకినాడ సిటీ శాసనసభ సభ్యులు శ్రీ వనమాడి కొండబాబు... ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి శాసన మండలి సభ్యులు శ్రీ పేరాబత్తుల రాజశేఖరం శాసన మండలి సభ్యులు శ్రీమతి కర్రి పద్మశ్రీ కాకినాడ సిటీ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి వీరు కాకినాడ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీ పెంకె శ్రీనివాస్ బాబా మాజీ మంత్రి శ్రీ చిక్కాల రామచంద్రరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని కాపాడుకుందాం.. సమ్మె విరమించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పిలుపు



న్యూస్ డెస్క్, 14 ఏప్రిల్ (బిఎన్ఎస్): ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మె నిర్ణయం సరైంది కాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన కీలక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై గత ప్రభుత్వం హడావిడిగా నిర్ణయం తీసుకుందని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం ఈ అంశంపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని, సంస్థ ఆర్థిక స్థితిగతులను బట్టి కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపారు. విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు మినహా మిగిలిన అన్ని సమస్యలపై చర్చించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

సంస్థ బలోపేతానికి చర్యలు..

గతంలో ఉన్న రూ.1205 కోట్ల పీఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు, రూ.690 కోట్ల సీసీఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని మంత్రి ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని, 1134 మందికి కారుణ్య నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. కొత్త ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా చివరి దశలో ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీ ఉనికి ప్రశ్నార్థకం కాలేదని, పైగా 90కి పైగా డిపోలు ఇప్పుడు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు. ఇటీవలే 2.1 శాతం డీఏ అమలు చేశామని, పీఆర్సీ అంశం కూడా పరిశీలనలో ఉందని మంత్రి వెల్లడించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం అనే మూడు సూత్రాలతో తమ ప్రభుత్వం పని చేస్తోందని, కార్మికులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమ్మె ఆలోచన విరమించుకోవాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# జువ్వలదిన్నె లో నేడు జగన్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

పర్యటన షెడ్యూల్ ఇలా..

ఉదయం 9:00 గంటలకు: తాడేపల్లి నివాసం నుండి జగన్ బయలుదేరుతారు.

ఉదయం 10:30 గంటలకు: జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ చేరుకుని పనులను పరిశీలిస్తారు.

ఉదయం 11:00 గంటలకు: స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను వింటారు.

మధ్యాహ్నం: పర్యటన ముగించుకుని తిరిగి తాడేపల్లికి ప్రయాణమవుతారు.

అండగా నిలిచేందుకే ఈ పోరాటం: మాజీ మంత్రి కాకాణి

జగన్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ హయాంలో 90% పూర్తి చేసిన జువ్వలదిన్నె హార్బర్ పనులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిపివేసింది. హార్బర్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి మత్స్యకారుల పొట్ట కొట్టాలని చూస్తున్నారు. వీరికి అండగా నిలబడి, వారి గొంతును ప్రభుత్వానికి వినిపించేందుకే వైఎస్ జగన్ ఇక్కడికి వస్తున్నారు" అని స్పష్టం చేశారు.

జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుండి పెద్ద ఎత్తున మత్స్యకారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది.

# దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

### పులిమామిడి గ్రామ బిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అఫ్రోజ్



బిఎన్ఎస్, పులుమామిడి: నవాబుపేట్ మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులుమామిడి గ్రామ బిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అఫ్రోజ్ మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు సమాజంలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల విద్యా, సామాజికాభివృద్ధి కోసం ఆయన పడిన తపనను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలిగి, గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పులుమామిడిలో వైభవంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



బిఎన్ఎస్,పులుమామిడి: వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో సుందరంగా అలంకరించి గ్రామస్తులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు నక్క చంద్రశేఖర్, రాజమోళ్ల భాస్కర్, జుట్టు శ్రీనివాస్ గౌడ్, సులిగే రాఘవేంద్ర, మహేష్, ఎన్. ప్రభాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి దిశానిర్దేశం చేసే అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని వారు కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా సాధికారత మరియు విద్యా వికాసం కోసం ఆయన పడిన తపన వెలకట్టలేనిదని వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత ఉన్నత చదువులు చదివి, సామాజిక మార్పులో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో నడవడం ద్వారానే నిజమైన సమానత్వం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో స్థానిక రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో గ్రామాన్ని మారుమోగించారు.

# అత్తాపూర్ లో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



బిఎన్ఎస్ ,అత్తాపూర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడేమ్ సుధాకర్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు నేడు అందరికీ అందుతున్నాయని కొనియాడారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయకుమార్, జైనంద్ రెడ్డి, రమేష్, సిద్దేశ్వర్, కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, నరేష్, ప్రవీణ్ చంద్, శివరాజ్ గౌడ్, బాలకృష్ణ, శేఖర్ శెట్టి, ముత్యం రెడ్డి, అమన్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జై భీం సోదరులు జై స్వరాజ్ అనాలి!

### జై స్వరాజ్ పార్టీతోనే ప్రజల ఆకాంక్షలకు పరిష్కారం సాధ్యం అంబేద్కర్ జయంతి వేడుకల్లో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ



బిఎన్ఎస్ :అంబేద్కర్ వారసులు జై స్వరాజ్ అని నినదిందాల్సిన సమయం ఆసన్నమైందని, జై స్వరాజ్ పార్టీతోనే సగటు భారతీయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, అంబేద్కర్ జయంతి సందర్భంగా జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నేటి పాలకులు పూర్తిగా విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, స్వాభిమాన జీవనం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు, దళితులు, అణగారిన వర్గాలు ఇంకా అన్యాయానికి గురవుతూనే ఉన్నాయని విమర్శించారు. ఈ పరిస్థితులను మార్చాలంటే కేవలం మాటలు కాదు, కార్యాచరణతో ముందుకు వచ్చే రాజకీయ శక్తి అవసరమని, ఆ శక్తి జై స్వరాజ్ పార్టీనే అని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నిజమైన ప్రత్యామ్నాయం జై స్వరాజ్ మాత్రమేనని అన్నారు.

"జై భీం అన్నది మన ఆత్మగౌరవానికి ప్రతీక... జై స్వరాజ్ అన్నది మన భవిష్యత్తుకు దారి చూపే నినాదం" అని ఆయన తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, సమాన హక్కులు, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రజలంతా జై స్వరాజ్ పార్టీ జెండా కింద ఐక్యమవ్వాలని కేఎస్ఆర్ గౌడ పిలుపునిచ్చారు.

# రాజేంద్రనగర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బిఎన్ఎస్, రాజేంద్రనగర్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ చౌరస్తా వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుస్తకాల నర్సింగ్ రావు మరియు కన్యగారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించి, అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. "చదువుకో, పోరాడు, సంఘటితం అవ్వు" అని ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ సమాజానికి దిక్సూచి అని, సామాజిక మార్పుకు విద్య ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే కాకుండా, సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. అంబేద్కర్ గారిని కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడానికే పరిమితం చేయకుండా, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. కుల, మత విభేదాలు లేని సమసమాజ స్థాపన కోసం యువత బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగుల సమ్మె ఏడవ రోజుకు చేరింది



బిఎన్ఎస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14,బాన్సువాడ: తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సమ్మె ఏడవ రోజుకు చేరింది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా బాన్సువాడ డివిజన్ ఆర్టిసన్ కార్మికులు డివిజన్ విద్యుత్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ అనంతరం డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మె లేఖను అంబేద్కర్ విగ్రహం వద్ద సమర్పిస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్‌కు చెందిన ఆర్టిసన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిట్లంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బిఎన్ఎస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అవేజ్ బేగ్, గ్రామ కార్యదర్శి బలరాం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, రామ్ రెడ్డి మోహన్ రెడ్డి శపథం రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### పులుమామిడి గ్రామ రజక సంఘం అధ్యక్షులు సిహెచ్. యాదగిరి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు




బిఎన్ఎస్ ,హైదరాబాద్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులుమామిడి గ్రామ రజక సంఘం అధ్యక్షులు సిహెచ్. యాదగిరి పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించి, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో కులమతాల అంతరాలను తొలగించి, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని యాదగిరి పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు విద్యావంతులై ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి అందాలని, సమసమాజ స్థాపన కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు మరియు తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.





# నవాబుపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి..

### రోడ్డు భద్రతపై ఎస్సై అవగాహన

బిఎన్ఎస్,నవాబుపేట: మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం యువకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అంతా కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచంలోనే సగర్వంగా తలెత్తుకునేలా పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కరని కొనియాడారు. దళితులు, వెనుకబడిన తరగతులు మరియు మహిళలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని గుర్తు చేస్తూ, ఏ వర్గమైనా ఈ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జ్ఞాన సముపార్జన కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఒక వర్గానికో, కులానికో పరిమితమైన వ్యక్తి కాదని, దేశంలోని ప్రతి పౌరుడికి కావలసిన మహా మేధావి అని వక్తలు స్పష్టం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎస్సై గిరి యువతకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ప్రాణాలను కాపాడుకోవాలని, సామాజిక భద్రత పట్ల ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌరారంలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు



బిఎన్ఎస్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో గౌరారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అనసూయ శంకర్, ఉప సర్పంచ్ హనుమాన్లు తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ముంగి జైపాల్ రెడ్డి

బిఎన్ఎస్, నార్సింగి/రాజేంద్రనగర్: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు, చిరస్మరణీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వేడుకల్లో ముంగి జైపాల్ రెడ్డి తో పాటు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించిన ఘనత అంబేద్కర్ గారికే దక్కుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



## ప్లీజ్ ఒక్క చాన్స్ ఇవ్వండి

తెలుగులో మెంటల్ మదిలో, చిత్రలహరి వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ వార్తల్లో నిలిచింది. ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉన్న ఈ నటి, తన వ్యక్తిగత కారణాల వల్ల సినిమాలకు కాస్త విరామం ఇచ్చింది. అయితే, ఇప్పుడు ఆమె మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నివేదా తన కెరీర్ జోరుగా సాగుతున్న సమయంలోనే బిజినెస్ మెన్ రజిత్ ఇబ్రాన్‌తో ప్రేమలో పడింది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్న ఆమె, 2023లో సినిమాలకు దూరం అయింది. అంతేకాకుండా తన ప్రియుడితో క్లోజ్‌గా దిగిన ఫొటోలను షేర్ చేస్తూ.. కాబోయే భర్తను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక పెళ్లి బంధంతో ఒక్కటికాబోతున్నట్లు కూడా హింట్ ఇచ్చేసింది. దీంతో అంతా పెళ్లి చేసుకుని సెటిల్ అయిపోతుందని భావించారు.

ఈక్రమంలోనే.. విధి వైపరీత్యం వల్ల వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుండి ప్రియుడితో ఉన్న ఫోటోలన్నీ తొలగించి బ్రేకప్‌పై అందరికీ హింట్ ఇచ్చేసింది. తాజాగా రజిత్ మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకోవడంతో, నివేదా తన గతాన్ని వదిలేసి మళ్లీ కెరీర్ మీద దృష్టి పెట్టిందట. ప్రస్తుతం నివేదా మళ్లీ వెండితెరపై మెరవాలని ఆరాటపడుతోంది. ఇందులో భాగంగా ఆమె టాలీవుడ్‌లోని పాత మేకర్స్‌ను, దర్శకులను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో స్టార్ హీరోల సినిమాల్లో నటించినప్పటికీ, ఇప్పుడు కేవలం హీరోయిన్ పాత్రలే కాకుండా కథలో ప్రాధాన్యత ఉన్న ఎలాంటి పాత్రనైనా ..క్యారెక్టర్ రోల్స్ లేదా సెకండ్ హీరోయిన్‌గా చేయడానికి తాను సిద్ధమేనని తెలుపుతోందని తెలుస్తోంది. ప్లీజ్ నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి అంటూ దర్శకనిర్మాతలను రిక్వెస్ట్ చేస్తోందట. ప్రేమ కోసం ఎదుగుతున్న కెరీర్‌ను పక్కన పెట్టి, ఇప్పుడు మళ్లీ కష్టాల్లో ఉన్న నివేదాను చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. “ఆమె గొప్ప నటి.. ఖచ్చితంగా మంచి కమ్‌బ్యాక్ ఇస్తుంది” అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## ఓటీటీలోకి వచ్చేస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్

స్టార్ హీరోయిన్ తాప్సీ పన్ను ప్రధాన పాత్రలో నటించిన పవర్‌ఫుల్ కోర్ట్‌రూమ్ డ్రామా ‘అస్సి’ ఎట్టకేలకు డిజిటల్ తెరపైకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ఓటీటీ విడుదల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా తీపి కబురు. అనుభవ్ సిన్హా దర్శకత్వంలో వచ్చిన ‘అస్సి’ చిత్రం మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల వంటి సున్నితమైన, కఠినమైన సామాజిక అంశాల చుట్టూ తిరుగుతుంది. ఈ ఇన్వెస్టిగేటివ్ డ్రామాలో తాప్సీ ఒక ధైర్యవంతురాలైన న్యాయవాదిగా నటించి, తన అద్భుతమైన నటనతో అందరినీ కంటతడి పెట్టించింది. అలాగే మలయాళ నటి కని కుస్రుతి అత్యాచార బాధితురాలిగా కనిపించి ఆకట్టుకున్నారు. థియేటర్లలో విడుదలైనప్పుడు ఈ సినిమా విమర్శకుల నుంచి సెలబ్రిటీల నుంచి భారీ ప్రశంసలు అందుకుంది.

థియేటర్లలో విడుదలైన దాదాపు రెండు నెలల తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి వస్తుండటం విశేషం. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఏప్రిల్ 17 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. అయితే, ప్రస్తుతానికి కేవలం హిందీ వెర్షన్ మాత్రమే అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. సౌత్ భాషల వెర్షన్లపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కాగా.. పెళ్లి తర్వాత తాప్సీ తన సినిమాల విషయంలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. భారీ కమర్షియల్ సినిమాల కంటే కంటెంట్ ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తోంది. ‘అస్సి’ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ఆమె క్రేజ్ మళ్లీ పెరిగింది. సామాజిక బాధ్యత గల కథాంశంతో వచ్చిన ఈ సినిమాను ఓటీటీలో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఆలియా భట్ కొత్త పాన్ ఇండియా ప్రాజెక్ట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ గతేడాది ‘జిగ్రా’ వంటి సక్సెస్ తర్వాత ఇప్పుడు ‘అల్ఫా’ అనే పవర్‌ఫుల్ స్పై థ్రిల్లర్‌లో నటిస్తోంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ మొదటి ఫిమేల్ లీడ్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా జూలై 10, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన గ్రాఫిక్స్ పనులు, పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ఆలియా భట్‌కు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె తెలుగు పాన్ ఇండియా సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు టాక్. ఆలియా భట్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ‘ఆర్ఆర్ఆర్’ సినిమాలో సీతగా కనిపించి తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. ఆ సినిమాలో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, ఇప్పుడు మరోసారి టాలీవుడ్‌లో మెరవబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న ‘ఎన్టీఆర్-నీల్’ (డ్రాగన్) సినిమాలో ఆలియా భట్‌ను ఒక పవర్‌ఫుల్ పాత్ర కోసం సంప్రదించారట. ఇందులో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తున్నప్పటికీ, ఆలియా కోసం ఒక కీలకమైన, కథను మలుపు తిప్పే పాత్రను నీల్ డిజైన్ చేసినట్లు టాక్. ఇప్పటికే ఆలియా, ఎన్టీఆర్ మధ్య మంచి స్నేహం ఉండటంతో ఆమె ఈ ప్రాజెక్టుకు ఓకే చెప్పే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ వార్త బయటకు వచ్చినప్పటి నుంచి సోషల్ మీడియాలో ఆలియా ఫ్యాన్స్ హడావుడి మొదలుపెట్టారు. ‘అల్ఫా’తో బాలీవుడ్‌ను, ఎన్టీఆర్ మూవీతో టాలీవుడ్‌ను ఆలియా ఏలేయడం ఖాయమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఒకవైపు బాలీవుడ్‌లో ‘లవ్ అండ్ వార్’, ‘జీ లే జరా’ వంటి సినిమాలు చేస్తూనే, మరోవైపు ఇలాంటి సౌత్ ఇండియన్ పాన్ ఇండియా సినిమాల్లో భాగమవ్వడం ఆలియా క్రేజ్‌ను మరింత పెంచుతోంది.

## ఓజస్ గంభీర రాంపేజ్ బిగిన్స్




టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన ‘ఓజి’ చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కబోతుంది. సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో అదరగొట్టిన ఈ సినిమా సెన్సేషనల్ హిట్ సాధించడంతో పార్ట్ 2 కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ‘ఓజస్ గంభీర -- రాంపేజ్ బిగిన్స్’ అనే టైటిల్ తో పార్ట్ 2 పనులు మొదలు పెట్టినట్టు సమాచారం. ఈ భారీ ప్రాజెక్టును పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరియు పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మొదటి భాగం హిట్ కావడంతో సీక్వెల్‌ను అంతకు మించిన భారీ బడ్జెట్ మరియు అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ మేనరిజమ్స్ మరియు సుజీత్ టేకింగ్ ఈ పార్ట్ 2 లో మరో లెవల్‌లో ఉండబోతున్నాయని సమాచారం. పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రాలలో ఇది ఒకటిగా నిలవనుంది. ‘ఓజస్ గంభీర’ అనే టైటిల్ వినగానే అభిమానుల్లో అప్పుడే పూనకాలు మొదలయ్యాయి. ‘రాంపేజ్ బిగిన్స్’ అనే ట్యాగ్‌లైన్ సినిమాలోని యాక్షన్ ఏ స్థాయిలో ఉండబోతుందో స్పష్టం చేస్తోంది. సినిమా షూటింగ్ మరియు ఇతర వివరాలను త్వరలోనే మేకర్స్ వెల్లడించనున్నారు.